# శాంతివనం

## పిల్లలు అనుభవాలు ప్రయోగాలు



**మంచికంటి**

# శాంతివనం

## పిల్లలు అనుభవాలు ప్రయోగాలు

## మంచికంటి

### పాఠశాల

పాఠశాల అంటే అది కేవలం ఒక భౌతిక ప్రదేశం కాదు. అది పిల్లల ఆంకాక్షలకూ, అభివృద్ధికీ సంగమం. వారికిష్టమైన ప్రతి ప్రాణితో, ప్రతి వస్తువుతో, ప్రతి వాస్తవిక అంశంతో సాన్నిహిత్యం నెరపుకొనగల ఒక బహిరంగ ప్రపంచం. పాఠశాలక్కావల్సింది బోధకులూ, మహోపాధ్యాయులూ కాదు. కోరినప్పుడు స్నేహ హస్తం అందించగల మంచి మిత్రులు.

**– అరవిందుడు**


**శాంతివనం ప్రచురణలు**

పడమటి నాయుడుపాలెం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా-523226

saantivanam.com, saantivanam.blogspot.com

email : santivanam@gmail.com

# SAANTIVANAM

PILLALU ANUBHAVAALU,
PRAYOGAALU

**Manchikanti**
**Saantivanam,**
**Padamati Nayudupalem,**
**Chimakurthy (M), Prakasam Dts - 523 226**
**email : manchikanti04@gmail.com**
**web : saantivanam.com**

**MEGHA ENT Hospital, Ongole.**

2nd edition : July 2014

© Writer

Copies : 50,000

Compose & Layout : Manu Graphics
*9866460009*

Cover Photos : Chandra

Cover Design: Mastanaiah, Ongole.

Copies available at :

**NAVODAYA BOOK HOUSE**
Opp: Aryasamaj, Badichowdi
Hyderabad.

**NAVODAYA PUBLISHERS**
Eluru Road, Vijayawada.

**VISALANDRA BOOK HOUSE**
Hyderabad and all branches

**PRAJASKTHI BOOK HOUSE**
Hyderabad and all branches

**MANCHI PUSTAKAM**
Hyderabad - Ongole

ebook : www.kinige.com

Printed at :

**Jyothi Marketing**
Ongole.

**Price : Rs.200/-**

# లోపలి పేజీల్లో

## ముందు మాటలు


పాఠశాల విద్యలో నవ్య ప్రయోగం 09
సహజంగా ఉండాల్సిందిదే! 13


## I పి.నాయుడు పాలెం పాఠశాల పిల్లలతో ప్రయోగాలు


నేనూ శాంతివనం - పిల్లలు - చదువులు 15
చదువంటే! 22
తరగతి గది - సృజనాత్మకతకు నిలయం 23
నాయుడు పాలెంలో అడుగు పెట్టినప్పటి నుండి 27
పిల్లలే నా హీరోలు - ఆడపిల్లలు మరీనూ 32
పిల్లలు - ప్రయోగాలు - తరగతి గది 34
సాంస్కృతిక కార్యక్రమాలు మొదలు 36
మొదటి కార్యక్రమం విజయవంతం 39
నాయుడుపాలెం - కోలాటం 41
కథలు కర్రిక్యులమ్‌లో భాగం 42
ఫీల్డ్ ట్రిప్స్ కొండలు ఎక్కడం 44
మా పిల్లలే గ్రౌండ్ తయారు చేసుకున్నారు. 48
సృజనాత్మక కృత్యాలు, లలిత కళలు 50
పిల్లలే నాటకాలు రాస్తారు వేస్తారు 53
పుస్తక మార్గం 55
శాంతివనం, తరగతి గది గ్రంథాలయం 56
చీమకుర్తి గ్రంథాలయం పాఠశాలకు అనుబంధం 59
చదవడం, రాయడం రానివాళ్ళు - మ్యాజిక్ 60
ఉపాధ్యాయుడు తరగతి గదిలో నిలబడితే 62
తరగతిలో పిల్లలకు అంతా స్వేచ్ఛే 63
టీవీ, సీడీ ప్లేయర్ - టెక్నాలజీ వినియోగం 64
శ్రీనూ, మహేష్ 66
తరగతి గది ఆకర్షణీయంగా, గోడ పత్రిక, స్లిమ్ కార్డులంటే 68
సాయంత్రం ఆటలు 70
పిల్లలే అన్నీ చేస్తారు 73
సువార్తమ్మ వలసపోయిన కథ 75
ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్ 77
డైరీ, నాయుడుపాలెంలో పుస్తకం రాజ్యమేలుతుంది 79
పదకొండు రోజుల ప్రయోగం 79
సర్కస్ విన్యాసాలు 80
టగ్ ఆఫ్ వార్, ఆడపనులు, మగపనులు 81
పిల్లలు రాసిన సాహిత్యము 83

## II. శాంతివనం పిల్లల అనుభవాలు

| | |
|---|---|
| బాల్యం భోరుమంటోంది | 88 |
| శాంతివనం స్థాపన | 89 |
| శాంతివనం ఒంగోలు నుండి నాయుడుపాలెం | 93 |
| డాక్టర్ సుధాకర్ ఆచరణ శాంతివనం అనుసరణ | 95 |
| గ్రామంలో శ్రమదానం | 97 |
| నేను లేనప్పుడు కూడా | 98 |
| శాంతివనం పిల్లలు - సృజనాత్మకత | 98 |
| ప్రశాంతి నవోదయా విద్యాలయం | 100 |
| ఈ సంక్రాంతికి ఒకే సారి ఎన్నో కార్యక్రమాలు | 102 |
| శాంతివనం సంక్రాంతి సాంస్కృతిక యాత్ర | 102 |
| కొణిజేడు పిల్లల కార్యక్రమం | 103 |
| కలికివాయ సాంస్కృతికం | 107 |
| శాంతివనం పిల్లలు, పిల్లల రచనలు, స్వయం అభ్యసనం | 110 |
| శాంతివనం ప్రాజెక్ట్, శాంతివనం లక్ష్యాలు, కార్యక్రమాలు | 110 |
| ప్రాజెక్ట్‌లోని అంశాలు | 112 |
| ఆహారంలో ప్రయోగాలు, సహజమైన మంచి ఆహారం | 115 |
| శాంతివనం పిల్లల సాహిత్యం | 116 |

## III. విద్య - నేను నా అనుభవాలు

| | |
|---|---|
| చిన్నారీ మన్నించవా నన్ను | 128 |
| స్వయం అభ్యసనం | 135 |
| వికాస విద్యావనం - విజయవాడ | 137 |
| ఉపాధ్యాయుడిని కాకముందు | 140 |
| పల్లెటూళ్ళో ఉండడం అయ్యేపనేనా | 142 |
| రేడియో దివ్య ఔషధం | 144 |
| సాహిత్యమే ప్రధానమనుకున్నాను | 145 |
| ప్రాథమిక పాఠశాలకే పరిమితమయ్యాను | 146 |
| నాక్లాస్‌లో ఎవరైనా కూర్చోవచ్చు | 147 |
| వయసుతో సంబంధం లేదు | 148 |
| ఊళ్ళో చదువుకునే పిల్లలు క్రికెట్ | 149 |
| ఒక డస్టర్ టీచరంత పని చేస్తుంది | 151 |
| మా కుటుంబం పిల్లల కోసమే | 151 |
| వెనుకబడిన పిల్లల్నే ప్రశ్నించాలి | 153 |
| టీచర్ కొడితే | 154 |
| సుశీల తలుపుకు తాళం | 155 |
| మనిషి తనను తాను తెలుసుకోకపోతే | 156 |

పిల్లలు ఎలా నేర్చుకుంటారు, ఇంగ్లీషు - మాతృభాష 157
ఆంజనేయులూ కథలూ , కవితలూ 158
వందమంది పిల్లలకైనా చెప్పొచ్చు 159


## IV. ప్రభుత్వ పాఠశాలతో అనుభవాలు


చిరునవ్వొక వరం 162
చదువురాదు అన్నమాటే నిజం కాదు 164
ఎంత మంచి టెక్స్ బుక్స్ - అంత చెడ్డ గైళ్ళు 165
గొప్ప ఇంగ్లీషు టెక్స్ బుక్స్ 166
ఇంగ్లీషు బోధన చెయ్యాలి 167
ఎవరికోసం బోధన చెయ్యాలి 170
నాయుడుపాలెం - హైస్కూల్ పిల్లలు 171
ఈ గైళ్ళు ఎంత అన్యాయం 172
చదువంటే చూసిరాతేనా 173
డ్రాపవుట్స్ 174
ఇప్పుడు రాయడం వల్ల కూడా డ్రాపవుట్స్ 175
రాయడం కష్టమైన పని 175
విద్యా హక్కు చట్టమంటే ఏమిటి? 176
ఉపాధ్యాయులుగా ఎంత అజ్ఞానంలో ఉన్నాం 177
ప్రభుత్వ పాఠశాలల్ని అధ్వాన్నం చేసిన తీరు 179
హెడ్ మాష్టర్స్ 180
Children are mirrors of the teacher 183
సిలబస్ ఇష్టం కావాలి 184
టీచర్లకు సర్వ సదుపాయాలూ! మరి పిల్లకు 186
ఉపాధ్యాయులు - జీవిత వైఫల్యం 189
స్కూళ్ళల్లో యూనియన్ల ప్రభావం 193
ఉపాధ్యాయుల సంసిద్ధత, వ్యవస్థలోపం, పిల్లల పాలిట ఆశనిపాతం 195
సిలబస్ అయిందా! లేదా! 197
ప్రభుత్వ ఉపాధ్యాయులు - నేటి సమాజం 198


## V. మరికొన్ని చదువుల సంగతులు


పల్లెలో పిల్లల్తో 201
కొట్టడం తిట్టడం లేవు 202
రెండు రోజులు వరుసగా సెలవైతే 203
ఏ వృత్తిలో సిగ్గు పడని వారు ఉపాధ్యాయులుగా 204
మారు పేర్లతో పిలవాలనిపిస్తుంది 204
పిల్లల నిజాయితీకి పరీక్ష, స్నేహం విలువ, రికార్డు వర్క్, విజిత పాటలు 205
పలకలపై సంగీతం, పిల్లలు, పెన్నులు, పిల్లలు-ప్రయోగాలు, వినాయక చవితి 206

మట్టి బొమ్మలు, ప్రీ స్కూల్ నుండి హైస్కూల్ వరకు 207
మంచికంటి సారు చచ్చిపోయాడు 208
ప్రాథమిక తరగతికి కథల పుస్తకాలు చాలు 209
చాలామంది పిల్లలకు నవ్వడమే తెలియదు 210
దుర్గి సినిమా సూపర్ డూపర్ హిట్ 210
అసెంబ్లీలో పాటలు 211
ఆడపిల్లలు డాక్యుమెంటరీ 212
ప్రయోగాలు - ల్యాప్ టాప్ 212
పిల్లల్లో బాధ్యత 213
గ్రామంలో అందరూ చదువుకోవాలి 214
24 గంటల బడి 214
ఉదయం వేకప్ యాక్టివిటి 215
నా బాత్‌రూమ్ నేనే కడుక్కుంటున్నాను 215
అంజలి ఆర్ట్ అండ్ కల్చర్ 216

## VI. కొన్ని విద్యా వ్యాసాలు

మాతృబాషే నాకు పునర్జన్మ 218
ఉపాధ్యాయులు ఎలా బోధించాలి? 219
పిల్లలూ, ఉపాధ్యాయులూ, తల్లిదండ్రులూ 222
పుస్తక పఠనం ఉన్నత జీవనానికి రాచబాట 224
పాఠశాలకు పిల్లల మూల్యాంకనం 226
నేటి విద్యాలయాలు - గాడి తప్పిన ఆలయాలు 230
వారధి నుండి శాంతివనంకు ప్రయాణం 236
మానవ ముఖాల్ని, మనిషి స్పర్శను కోరుకుంటున్న విద్యాలయాలు 239

## పి.నాయుడుపాలెం పాఠశాల పిల్లలతో

# ప్రయోగాలు









# చదువంటే

చదువంటే నేర్చుకోవడం కదా!

చదువంటే తెలుసుకోవడం కదా!

సమాజంలో కలవడం కదా!

లోకాన్ని చూడడం కదా!

మనలోని జ్ఞానాన్ని వికసింపచెయ్యడం కదా!

మన ఆలోచనలకు, భావాలకు, ఊహలకు రెక్కలు తొడగడమే కదా!

మన గురించే కాకుండా, మన చుట్టూ ఉన్న వాళ్ల గురించి

అవసరం ఉన్న వాళ్ల గురించి ఆలోచించడమే కదా!

చదువంటే తనలో ఉన్న ఆలోచనలకు, అభిరుచులకు మెరుగుపెట్టుకోవడమే కదా!

వారసత్వంగా వస్తున్న సంస్కృతులకు వారధి కావడమేగా!

చదువంటే అజ్ఞానాన్ని తొలగించుకుంటూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడమేగా!

నలుగురికీ ఉపయోగపడడమేగా!

తీసుకోవడం కంటే ఇవ్వడంలోనే ఆనందాన్ని వెతుక్కోవడం కదా!

మనుషుల్లో ఉండే మృగత్వాన్ని తొలగించుకోవడమేగా!

మనుషుల్లో ఋషిత్వాన్ని పెంపొందించుకోవడమేగా!

నా కోసం సమాజమని కాకుండా సమాజం కోసం నేనని తెలుసుకోవడమేగా!

మనిషి జన్మకు సార్థకత ఏర్పరచుకోవడమేగా!

మనుషుల్నీ, పశువుల్నీ, సమస్త జీవజాలాన్ని ప్రేమతో అక్కున చేర్చుకోవడమే కదా!

ప్రేమాభిమానాల్ని పెంచుకోవడం, పంచుకోవడమే కదా!

నలుగురికీ ఉపయోగపడే తత్వాన్ని బోధపరచుకోవడమే కదా!

జీవన తత్వాన్ని అర్థం చేసుకోవడమే కదా!

వీటన్నింటికి మూలమైన గ్రామీణ జీవనాన్ని అలవరచుకోవడమే కదా!

# తరగతి గది - సృజనాత్మకతకు నిలయం

మొత్తం ఉపాధ్యాయ వృత్తిలో 23 సంవత్సరాలు పనిచేశాను. 20 సంవత్సరాలు ఒక భాగమైతే, మూడు సంవత్సరాలు మరొక భాగం. ఇరవై సంవత్సరాలలో కొంత తెలిసి, మరికొంత తెలియక, చెయ్యాలనుకున్న చోట చెయ్యలేక, చేసినా సంతృప్తి లేక ఎంతో అసంతృప్తిగా గడిచిపోయింది. కానీ సరైన కార్యక్షేత్రం కోసం ఎదురుచూస్తున్న సమయంలో నాయుడుపాలెం కనపడింది

ఈ స్కూలుకు వచ్చినప్పటి నుండీ ప్రయోగాలే. పిల్లలకు సంబంధించిన ప్రయోగాలే. అటు స్కూల్లోనూ, ఇటు శాంతివనంలోనూ ప్రయోగాలే. చదువురానివాడంటూ ఉండడని నిరూపించే ప్రయోగాలు. మానసికంగా ఎదుగుదల లేకపోయిన పిల్లలు తప్ప, ప్రతివాడూ చదవగలిగే స్థోమత కలిగి ఉంటాడు. ప్రతి వాళ్ల తెలివినీ సక్రమంగా ఉపయోగించుకోగలిగితే ఎలా ఉంటారో అలా ఉన్నారు పిల్లలు. చదువులో ముందుండే వాళ్లు స్వంతంగా చదువుతారు. అవగాహన చేసుకుంటారు. విషయాన్ని గురించి చర్చిస్తారు. స్వంత మాటలతో రాస్తారు. అదే విషయాన్ని గురించి ఇతరులతో వాదిస్తారు. తమకు ఎదురైన సంఘటనల గురించి వర్ణనాత్మకంగా, ఉత్కంఠ కలిగించే విధంగా రాయగలుగుతారు. స్వంతంగా కథలు రాస్తారు. పాటలు రాస్తారు. పాటలను ట్యూన్ చేస్తారు. పాటలకు నాట్యాన్నీ రూపొందిస్తారు. పోటీలు పడి పాటలు పాడతారు. బొమ్మలు గీస్తారు. ఆటలు ఆడతారు. ఒక మనిషి ఎన్ని రకాల సృజనాత్మక క్రియలు చెయ్యగలడో అన్నీ చేస్తారు. పిల్లలకు మనం కల్పించే వాతావరణం ముఖ్యం. నా క్లాసులో కర్రలుండవు. దెబ్బలుండవు. అరుపులూ కేకలుండవు. ప్రతి పిల్లవాడిని అర్థం చేసుకోవడమే ఉంటుంది. వాడి పరిస్థితులను అవగాహన చేసుకుని దానికనుగుణంగా అతనికి చదువు చెప్పడం ఉంటుంది. అందుకే ప్రతివాళ్లూ చదువుపట్ల సానుకూలంగా స్పందిస్తారు. ప్రతి దాన్నీ ఆసక్తిగా చూస్తారు. ప్రతి విషయం తెలుసుకోవడానికే ప్రయత్నిస్తారు.

నా తరగతికి రాకముందు చదువులో వెనుకబడినవాళ్లు సైతం నా తరగతిలో గొంతులు విప్పుతారు. కొద్దికొద్దిగా నేర్చుకుంటూ తప్పటడుగులేస్తారు. తరగతి పూర్తయ్యేసరికి గొంతెత్తి గానం చేస్తారు. ఎందుకంటే అందరినీ పలకరిస్తాను. అందరితో మాట్లాడిస్తాను. వెనుక కూర్చునేవాళ్లని, వెనుకబడిన వాళ్లందరినీ ముందుకు తీసుకువచ్చి కూర్చోబెడతాను. అడిగే ప్రశ్నలు ఏవైనా చివరి వాళ్లనే అడుగుతాను.

తరగతిలోనే గ్రంథాలయం ఉంటుంది. ఎప్పుడు ఎవరైనా పుస్తకం తీసుకొని చదువుకోవచ్చు. స్కూల్లో ఉండే పుస్తకాలన్నీ నా క్లాసులోనే ఉంటాయి. పాటలన్నీ నా క్లాసులోనే ఉంటాయి. ఎప్పుడు కదిలించినా పాట పాడడానికి, ఆట ఆడడానికి పిల్లలు సదాసిద్ధంగానే ఉంటారు. ఆడపిల్లలు ఇంకాస్త ముందుంటారు. ఏదైనా విషయాన్ని





LoOk
Sree

















చెప్పడానికి గానీ, చెయ్యడానికి పిల్లలు నేనంటే నేనని ముందుముందుకు వస్తారు.

ఊరిలోకి కొత్తగా వొచ్చిన ఏ పిల్లవాడైనా నా క్లాసుకు రావొచ్చు. ఇంటర్మీడియట్ పిల్లవాడి దాకా ఊళ్లో ఖాళీగా ఉండప్పుడు నా క్లాసులోకొచ్చి వినడముగానీ, పుస్తకాలు చదువుకోవడముగానీ చేస్తారు.

బలమైన కారణము లేకుండా మా పిల్లలు బడికి రాకపోవడము ఉండదు. ఇంటి దగ్గర తల్లిదండ్రులను ఎదిరించి బడికి వచ్చిన సందర్భాలెన్నో. గుంటిగంగకు ట్రెక్కింగ్‌కు పోయినప్పుడు ఒకమ్మాయి అక్కడ గుళ్లో ఏమని మొక్కుకుందంటే నేను రోజూ బళ్లోకి పోవాల. బాగా చదువుకోవాల. ఉద్యోగం చెయ్యాల అని. ఎందుకంటే ఇంటి దగ్గర గొర్రెలున్నాయి. ఇంటికి తలుపుల్లేవు. వాళ్ల అక్క నీళ్ళాడింది. ఈ కారణాలలో ఏదైనా కావొచ్చు. ఆ అమ్మాయి బడి మానెయ్యడానికి.

ఇంకో అమ్మాయి ఇటుకరాళ్ళ పనికిపోతుంటే వారం నుండీ ఒకటే ఆందోళన. సార్ నేనెళ్లిపోతున్నాను. నేనెళ్లిపోతున్నానని రోజూ నా దగ్గరకొచ్చి వాపోయేది. నేనేం చెయ్యను. ప్రస్తుతానికి నేను అశక్తుడను. అప్పటికీ ఈ సంవత్సరం పచ్చాక్కు పోతున్న మగపిల్లల్ని మా ఇంట్లో ఉండడానికి ఆహ్వానించాను. తల్లీతండ్రీ లేని పిల్లల్ని మాత్రమే ఉంచుకుని చదివించాలనుకున్న వాడిని. ఈ పిల్లల పరిస్థితి చూసి, ఎంతైనా ఈ పిల్లలకు చెయ్యాలని పిస్తుంది. ఎంతెంత తెలివి కలిగినవాళ్లు. పరిస్థితుల వల్ల ఎన్ని రకాలుగా పాడైపోతున్నారో చూస్తుంటే కడుపు తరుక్కుపోతోంది.

ఒకవైపు మానసిక అవసరాలు కలిగినవాడు శ్రీను. నేను వచ్చానంటే నా వెంటే ఉంటాడు. నన్ను కాపలా కాస్తుంటాడు. అటూ ఇటూ పోనియ్యడు. ఎవ్వరూ అతన్ని దగ్గరకు రానియ్యరు. అందరూ పోపో అనేవాళ్లే. నేను కూర్చో శ్రీనూ అంటూ ఉంటాను. మా పిల్లలు కూడా అదే అంటారు. అంతకుముందు బెదిరిపోయే

వాళ్లు కాస్తా ఇప్పుడు దగ్గరకొచ్చి చెయ్యి వేసినా ఏమీ అనరు.

మా స్కూల్లో చదవని పెద్ద పిల్లలొచ్చినప్పుడు అబ్బా ఇప్పుడెంత బాగుంది స్కూలు, మీరొచ్చిన తర్వాతే ఇయ్యన్నీ. అంతకుముందు ఆటల్లేవు. పాటల్లేవు. ఎప్పుడూ చావబాదేవోళ్లు. చాలామంది ఆ దెబ్బలకు బడి కూడా మానుకున్నారు అని చెప్పేవాళ్లు.

సాయంత్రమైందంటే పీటీ పెట్టండి అని అడుగుతారు పిల్లలు. ఆడుకోవాలి. వాలీబాల్, స్కిప్పింగ్, రింగ్‌బాల్ ఆడేవారు. మామూలుగా అయితే 3.30కి స్కూలు నిర్మానుష్యమౌతుందిగా. కానీ నాలుగున్నర, ఐదుగంటలదాకా పిల్లలుంటారు. ఐదు గంటల నుండి మళ్లీ ప్రైవేటు, తొమ్మిది గంటల వరకు ఉదయం ఐదు గంటల నుండి నాకు ఇంట్లో సందడి మొదలవుతుంది. విజితా, కావ్యా మూడు, నాలుగు సంవత్సరాల పిల్లలు. వాళ్లు కూడా నాకు స్టూడెంట్సే. క్లాసులో వాళ్లూ కూర్చుంటారు. వాళ్లూ పాటల, ఆటల ఏబీసీడీలకు ప్రతిస్పందిస్తారు. విజిత నా క్లాసులోనే మాటలు నేర్చుకుంటుంది.

క్లాసెప్పుడూ గోలగోలగా ఉంటుంది. నలభైయాభై మంది ఉన్నప్పుడు తప్పదుకదా! కర్ర తీసుకుని దెబ్బవేస్తే ఇంక మాట్లాడరు. అంటే ఏమీ నేర్చుకోరు. నేర్చుకునేటప్పుడు మాట్లాడకుండా ఎలా ఉంటారు. మాట్లాడుతూ వర్క్ చేసుకుంటూ ఉంటారు. వాళ్లకు పని చెప్పకుండా మన పనిలో మనముంటే వాళ్లు అరుస్తూనే ఉంటారు. అరిచారని కొట్టడంతో ముడుచుకుపోతారు. పిల్లల్ని గ్రూపులుగా విడదీసి కూర్చోబెడితే గోల తగ్గుతుంది. వాళ్లలో వాళ్లే ఎక్కువగా నేర్చుకుంటారు. పక్కవాడిని చూసి, తెలియని విషయము అడిగి వాళ్లే ఎక్కువగా తెలుసుకుంటారు.

సంవత్సరంపాటు

నా దగ్గర నవ్వుతూ, తుళ్ళుతూ హాయిగా ఆడుతూ

పాడుతూ నేర్చుకుంటున్నవాళ్లు

చదువును ఇష్టంగా చదువుకున్నవాళ్లు

నన్ను స్నేహితుడిగా భావించినవాళ్లు

వాళ్లలోని తెలివితేటలను వికసింపజేసినవాళ్లు

సృజనాత్మకతను ప్రదర్శించిన వాళ్లు

చెయ్యాలనుకున్నది చేసి, అడగాలనుకున్నది అడిగి

చదవాలనుకున్న పుస్తకాలు చదివినవాళ్లు

ఎన్నో ప్రయోగాలు చేసి కొత్త కొత్త విషయాలు తెలుసుకున్న వాళ్ళు

ఒక్కసారిగా ఈ స్కూల్‌నుండి పోయిన తర్వాత మామూలు పిల్లలైపోతారు.

***

# నాయుడుపాలెంలో అడుగు పెట్టినప్పటి నుండి

*Learning gives Creativity*
*Creativity leads to thinking*
*Thinking provides Knowledge*
*Knowledge makes you Great*

**– అబ్దుల్ కలామ్**

పాఠశాలలో అడుగుపెట్టిన మొదటిరోజు. హెడ్మాష్టర్ టేబుల్ చుట్టూ కుర్చీలున్నాయి. వాటిలో టీచర్లంతా కూర్చొని ఉన్నారు. ఎదురుగా పిల్లల బెంచీల ముందు పిల్లలు కూర్చొని ఉన్నారు. ఎవరి పనిలో వాళ్లు కాకుండా అందరూ బిక్క మొహాలేసుకు చూస్తున్నారు.

ఆ క్లాసులో పిల్లలతోనే ఆ రోజు నుండి నా అనుభవాలు మొదలయ్యాయి. అప్పటిదాకా పనిచేసొచ్చిన పాఠశాలల్లో ఒకే కమ్యూనిటీ పిల్లలు, ఒకే రకమైన ఆచార వ్యవహారాలు. దానికితోడు చిన్నచిన్న స్కూళ్లు. కొద్దిమంది పిల్లలు. పాఠశాల నిర్వహణ వ్యవహారము. అందుకే పిల్లలతో మమేకమైపోయి నేర్పించడం వీలుకాలేదు. అందుకే ఒంగోలుకు దూరమైనా వందలమంది పిల్లలున్న ఈ పాఠశాలను ఎంచుకున్నాను. ఈ పాఠశాలలో ఎంతో వైవిధ్యమున్న పిల్లలు.

అప్పటిదాకా బోధనాభ్యసనంలో నేను నేర్చుకున్న పద్ధతులన్నీ ఒకెత్తు. జిల్లా వ్యాప్తంగా టీచర్లకోసం మానవ హక్కుల విద్య, బాలల హక్కుల విద్యపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆ శిక్షణకు ప్రకాశం జిల్లా నుండి నేను ప్రాతినిధ్యం వహించాను. ఆటా, పాటా, సంగీతం, నాట్యం వంటి లలిత కళలు పాఠశాల పిల్లలకు బోధనాంశంగా ప్రవేశపెట్టడం జరిగింది. అప్పటిదాకా గిజూభాయినే చదివిన నాకు కొత్త మంత్రోపదేశం చేసినట్టయింది. కొంతవరకు యాంత్రికంగానే బోధించిన నాకు జ్ఞానోదయమైంది.

ఈ పాఠశాలలో పిల్లలకు పాటలతో బోధన మొదలుపెట్టాను. ముందు వాళ్లకు వచ్చిన పాటలు పాడమన్నాను. ఏ పాఠశాల పిల్లలనైనా పాటలు పాడమంటే ముందుగా క్రైస్తవ గీతాలనే పాడతారు. ఎందుకంటే వారం వారం సండే స్కూలుకు పోయి పిల్లలు నేర్చుకునేది ఆ పాటలే. రోజూ బళ్లో పిల్లలుపాడే జాతీయగీతం, వందేమాతర గీతాలను తప్పుల్లేకుండా పాడించే పాఠశాలల్ని వేళ్లమీద లెక్కబెట్టొచ్చు. ఏమంటే ప్రభుత్వ పాఠశాల నామమాత్రపు బడి మాత్రమే. అందులో ఉపాధ్యాయులు యాంత్రికంగా వస్తారు. బోధన యాంత్రికం. మాటలు యాంత్రికం. పిల్లలతో మెలగడం యాంత్రికం.

పిల్లల్ని పాఠాల నుండి స్వేచ్ఛగా వొదిలేసి గమనించసాగాను. చిన్నగా నాట్యం చెయ్యడం మొదలుపెట్టారు. ఓహో మనకు తెలియని విద్యలు వాళ్ల దగ్గరే

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Santivanam+Pillalu+Anubhavalu+Prayogalu**

* * *